# ఛీ! ఏం మగాడు?

*"మరెటు వెళ్తారు. మీకు తెల్సిన వాళ్ళెవరైనా వున్నారా? వుంటే ఆటోలో వెళ్ళండి" అన్నాడతను.*

*"అమ్మో! ఒక్కత్తినా?"*

*"మరేలా? పోనీ హోటల్లో గది తీసుకుందాం రండి. పొద్దున్నే లేచి నా బండి నేను ఎక్కేస్తాను. మీరు మీ బండి ఎక్కుదురుగాని.'?*

ఆమె ఏం మాట్లాడలేదు. 'తనకిష్టంలేదు. అపరిచితుడైన మొగవాడితో ఒంటరిగా హోటల్లో నా? అమ్మో! ఆయనకి తెలిస్తే...! ఇంకేమైనా వుందా?'

"మరితేల్చుకోండి, ఇప్పటికే పదకొండు దాటింది. వెళ్తే మీ వాళ్ళింటికి ఆటోలో వెళ్ళండి. లేపోతే హోటల్లో వేరే గది తీసుకుని వుండురుగాని, మాకేం భయం లేదు" అన్నాడతను తన సూట్ కేస్ చేతిలోకి తీసుకుంటూ.

గత్యంతరం కన్పించలేదు సునయనకు. 'అర్థరాత్రి ఒంటరిగా ఆటోలో పవన్ నగర్ వెళ్ళలేదు. పోనీ తను ఆటోలో తన వాళ్ళింటి దగ్గర దించిరావచ్చుగా. అతనామాట అనలేదు. తనూ అడగలేక పోతోంది. ఈ 'రాస్తారోకో' ఉద్యమం తను ప్రయాణం పెట్టుకున్నరోజే రావాలా? 'ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్' వరంగల్ వచ్చేటప్పటికి పెద్దగా లేటు కాలేదు. సాయంత్రం 6.10 కల్లా అది సికిందరాబాదులో వుండాల్సింది. కరెక్ట్ టైముకి వస్తే 8 గంటల గుంటకల్ ఎక్స్ ప్రెస్ లో తను కర్నూలు వెళ్ళేది. అతనికీ ట్రైను మిస్సయింది. నిజామాబాదు వెళ్ళాలట. ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్ కాజీపేట దాటింతరువాత అన్నీ అవాంతరాలే. జనగాం, ఆలేరు, భువనగిరి— ఎక్కడపడితే అక్కడ ఆపారు. జనం పట్టాల మీద కూర్చుని లేవందే బండి టక్కు టక్కుమంటూ చివరకు సికిందరాబాదు వచ్చేసరికి ఈ వరయింది. బండి దిగి జనం హడావుడిగా వెళ్ళిపోతోంటే ఏం చేయాలో తోచని తను అలాగే నిలబడి పోయింది.'

'అతని కవకాశం దొరికింది. బండిలోనే అతని పోకిరీ వేషాలు తను గమనించకపోలేదు. అస్తమానం అతని చూపులన్నీ తన ఎత్తైన గుండెల మీదే. తను అతనివంక చూసినప్పుడు తల బయటకు తిప్పుకునే వాడు. మనిషి బాగానేవున్నారు. 27, 28 ఏళ్ళు వుంటాయేమో, పొడుగ్గా పచ్చగా వున్నారు. ముఖాన జీరాడుతుండే ముంగురులని అలాగే వదిలేసే నిర్లక్ష్యం. కాఫీ కలర్ చొక్కా చారల పేంటులో టక్ చేశాడు. మనిషి బాగుంటే సరా, బుద్ధి బాగుండొద్దూ...'

'ఆటోలో ఒంటరిగా అర్ధరాత్రి పవన్ నగర్ దాకా వెళ్ళటంకంటే, హోటల్లో వేరేగది తీసుకుని వుండటమే ఉత్తమం లాగుంది. గదిలో కెళ్ళగానే తలుపులు బిగించుకుని పడుకుంటే తనకేం ప్రమాదముండదు. తన కిష్టం లేకపోతే అతను మాత్రం ఏ చేయగలడు' అనుకుంది సునయన ఓ నిర్ణయానికొస్తూ.

"ఏమంటారు మరి...?" అన్నాడతను అసహనంగా.

"సరేపదండి...'?

హోటల్ స్టేషన్ ఎదురుకుండానే నిద్రలో జోగుతున్న హోటల్ గుమాస్తాని లేపి అడిగాడతను "రెండు సింగిల్ రూమ్స్ కావాలి" అని.

"సింగిల్ రూమ్స్ లేవుసార్! ఒక్కటే డబుల్ బెడ్ రూం ఖాళీగా వుంది. కావాలంటే తీసుకోండి" అన్నాడతను పేరు, అడ్రసు రాయటానికి తన రిజిష్టరు అతని ముందుకుతోస్తూ.

అతను సందేహిస్తూ ఓ క్షణం నిలబడ్డాడు. తరువాత రిజిష్టర్ తీసుకుని దాంట్లో రాశాడతను. పక్కన నిలబడ్డ ఆమె చూస్తూనే వుంది. 'మిస్టర్ అండ్ మిసెస్ ఆనంద్, విజయవాడ' అని వారి జేబులోనుండి వందరూపాయల నోటు తీసి అడ్వాన్సు ఇచ్చాడు.

"ఒకే బెడ్ రూంలో రాత్రంతా అతనితో గడపటమా?" ఆమెకు ఏంతోచలేదు. నిశ్చేష్టతలో వుండిపోయింది.

"అరె కిట్టూ! సామాను రూం నెంబర్ 101లో పెట్టరా" అన్నాడు గుమాస్తా పక్కన్నస్టూలు మీద కూర్చున్న హోటల్ బాయ్ తో.

"పదండి..." అన్నాడు ఆనంద్ ఆమెతో.

"ఈ గుమాస్తా ఎదుట ఇప్పుడేం మాట్లాడినా ప్రమాదం' నీరసంగా అతని వెంట బయలుదేరింది సునయన. సామాన్లు లోపల పెట్టి రెండు బెడ్ల మీదా దుప్పటి సరిచేశాడు హోటల్ బాయ్.

"ఏ ఇరానీ హోటల్ నుండయినా ఓ బ్రెడ్, మస్కా, రెండు టీలు తీసుకురా" అని కిట్టూకి పది రూపాయలనోటిచ్చాడతను.

కిట్టూ వెళ్ళిపోయాడు. సునయన అలాగే నిలబడివుంది.

"సారీ మేడం. ఇప్పటి పరిస్థితిలో ఇంతకంటే ఏం చేయలేం. సంబంధంలేని స్త్రీ పురుషులంటే రకరకాల అనుమానాలొస్తాయి హోటల్ వాళ్ళకు. గదివ్వరు. అందుకని అలారాయాల్సి వచ్చింది. నేను స్నానం చేసివస్తాను..." అని అతను సూట్ కేస్ తెరచి టవలు, సబ్బుపెట్టె, లుంగీ తీసుకుని బాత్ రూంలోకి వెళ్ళిపోయాడు.

సునయన ఆలోచిస్తోంది. 'ఏం చేయాలి తనిప్పుడు? ఇతడితో, అపరిచితుడితో తను రాత్రెలా గడపగలదు. రాత్రి ఈ మనిషి తన్ను తన్నిగా వుండనిస్తాడా? రేప్ చేస్తే...? తను అరచిగోలపెడ్తే అందరిలో అవమానం తనకేగా? ట్రైనులో అందరిఎదుటా, అలా సిగ్గులేకుండా చూసినవాడు, ఇప్పుడు తను వంటరిగా దొరికిందే, వదిలపెడ్తాడా?"

ఆడవాళ్ళందరికీ అతీంద్రియశక్తో, సిక్స్ సెన్సో వుందని సునయన ప్రగాఢ నమ్మకం. తాము కళ్ళతో చూడకపోయినా తమని చూపులతో గుచ్చే మొగాళ్ళని ఆ అతీంద్రియశక్తి పట్టిస్తుందని ఆమె విశ్వాసం. ఆ సిక్స్ సెన్స్ తోనే తను అతను తనను చూస్తున్నాడన్న విషయం గ్రహించగలిగింది. తన పాతికేళ్ళ జీవితంలో ఆమెకు అనుభవం నేర్పిన పాఠమది.

'తను చక్కటి మనిషి. అది తన అభిప్రాయమే కాదు.అందరూ అంగీకరించిందే. చూసిన ఏ మొగాడూ, తన మీద నుండి చూపులు మరల్చుకోలేదు. ఏ మగవాడూ దొరికిన అవకాశాన్ని వదలుకోడు. అది తన అనుభవం. ఇతను తన్ని ఏం చేయకుండా వదిలి పెడ్తాడా? అందుకే ముందు తయారవటానికి వెళ్ళారు. స్నానం చేసివస్తే ఫ్రెష్ గా వుంటుంది కదా! బాత్ రూమ్ లో నుండి వచ్చి తన్నూ స్నానం చేయమంటాడు. తనకది ఇష్టం లేదు. పరపురుషుడితో ఛీ......'

అతను బాత్ రూం తలుపు తెరుచుకొని గదిలో కొచ్చారు.

"ప్రయాణం బడలికంతా తీరేట్టు హాయిగా, ఫ్రెష్ గా వుంది. స్నానం చేయకపోతే నాకు నిద్రపట్టదు. లేవండి... మీరు లేచి స్నానంచేసి రండి......" అన్నాడతను తడి టవల్ కుర్చీమీద ఆరేస్తూ.

ఒంటిన లుంగీ తప్ప ఏం లేదు. మొగతనం వుట్టిపడేట్టు ఠీవిగా, దర్జాగా వున్నాడు. 'తనీ పరిస్థితిలో లేకపోతే అతని హేండ్సం పర్సనాలిటీని తనూ మెచ్చుకునేదే. తన్నూ తయారవమంటున్నాడు. తనూ స్నానం చేస్తేగాని, తరవాత పనికి

అతనికి నచ్చదు లాగుంది. సిగ్గులేని మొహం. చిరునవ్వు కూడాను. అప్పనంగా ఆడదాని పొందు దొరికింది కదా అని సంతోషపడుతున్నట్టున్నాడు. తను స్నానం చేయదుగాక చేయదు. అతని ప్రతి సూచనా ప్రతిఘటించాల్సిందే. లేకపోతే అలుసుతీసుకుని......'

"లేవండి స్నానం చేసిరండి. బేరర్ బ్రెడ్, టీ తెస్తాడు. ఈ సమయంలో అంతకంటే ఏం దొరుకుతుంది? పన్నెండయిపోయింది. ఇంక ఆలస్యం చేయకండి మళ్ళీ పొద్దున లేవటం కష్టమవుతుంది" అన్నాడతను.

"అక్కర్లేదు. నేను స్నానం చేయనులెండి" అంది సునయన... సోఫాలో మోకాళ్ళు వంచి గుండెల దగ్గరికి లాక్కుని, వాటిచుట్టూ చేతులతో చుట్టి.

"పోనీ కాళ్ళూ చేతులన్నా కడుక్కొని చీరె మార్చుకోండి. మళ్ళీమళ్ళీ చెప్తున్నాను. మీరేం భయపడక్కర్లా, వెళ్ళిరండి..." అన్నాడు ఆనంద్ ఆమెవంకచూస్తూ.

'చూస్తున్నాడు తన గుండెలవంక. భయపడక్కర్లేదట...... దీపం తీస్తే గాని ఈ మగాళ్ళలో దాగిన జంతువులు బయటపడవు... ఏమో మనిషి మంచివాడేమో. తనను స్నానం చేయమని బలవంతం చేయటం లేదుగా. తనకీ ఛీదరగా వుంది. ముందు చీరెమార్చుకోవాలి.''

చీరె, లంగా, బ్రా, జాకెట్టు, సబ్బూ తీసుకుని బాత్‌రూం కెళ్ళి తలుపు బోల్ట్ పెట్టింది. గుడ్డలు విప్పి అద్దంలో తన్ను తాను చూసుకునే సరికి అతని పట్ల ఓ క్షణం కలిగిన సదభిప్రాయం మారిపోయింది సునయనలో. 'ఎంత అందంగా వుంది తను. మరీ అంత పొడుగూ, పొట్టీ కాకుండా పచ్చటి ఛాయలో కుందనపు బొమ్మలాగుంది తను. యింత కుదురైన ముఖం! ఎత్తైన గుండెల కొండలు, మధ్యలోయ, కింద మైదానం, తనకి పెళ్ళయి రెండేళ్ళయిందంటే ఎవరు నమ్ముతారు. తను చదువుకునే రోజుల్లో తనకెంత మంది బాడీగార్డులో. రామం తనంటే పడిచచ్చేవాడు. ఇంత అందాన్ని వృధాగా పోనిస్తాడా ఇతను! తన్ను కోరకుండా వుండటానికి ఇతనేం కామక్రోధాలు జయించిన ఋషిపుంగవుడా? లీలాశుకుడా? పైగా భయపడొద్దని చెప్తున్నాడు మర్మార్గుడు...'




కాళ్ళూ చేతులూ మొహం కడుక్కుందామనుకున్న ఆమె మనసు మార్చుకుంది. 'స్నానం చేస్తూ బాత్‌రూంలోనే గడిపితే సరి రెండు గంటలు. విసుగొచ్చి అతనే నిద్రపోతాడు.' అని స్నానం చేయనారంభించింది సునయన.

బాత్‌రూం అద్దంలో తనను తాను చూసుకుంటూ తన సుందర శారీరక భౌగోళిక ప్రపంచంలో విహరించటం ఆమె అలవాటు. ఆ కొండలూ, లోయలూ, మైదానాల్లో విహారం ఎంతసేపైనా తనవితీరదు ఆమెకు. ఒకోసారి మొగజాతి మీద జాలికూడా కలిగేది ఆమెకు. తనే తన అందాన్ని చూసి మురిసిపోతుంటే, మొగాళ్ళు తమలో వాలిక్కరుకున్నారంటే ఆశ్చర్యమేముంది! పోనీలే వాళ్ళనీ ఆనందపడనీ......' అనుకునేది ఆమె.

బాత్‌రూం తలుపు దబదబా చప్పుడయింది.

"ఎంతసేపండీ బాత్‌రూంలో... టీ చల్లారిపోతోంది త్వరగారండి..." అరుస్తున్నాడతను.

'ఆత్రుత... తేరగా దొరికే ఎందుకి కక్కుర్తి. తను బయటకు రాంగానే బెడ్‌మీదకు లాగాలనుకుంటున్నట్టున్నాడు...'

"వస్తున్నా..." అందికానీ స్నానం ముగించే ప్రయత్నం చేయలేదు సునయన.

'ఇలాంటి వాళ్ళని ఎంతమందిని చూసింది తను' కానీ వీళ్ళందరిలోకీ తన బావగారు అక్కభర్త అదృష్టవంతుడు. ఈ మొగాళ్ళంతా ఆడదంటే ఎందుకింతగా వెంపర్లాడతారో స్పష్టంగా తెల్సింది ఆయనవల్లే. అప్పటికి తన పెళ్ళి నిశ్చయమైంది. నెలరోజుల్లో ముహూర్తం. అక్క కాన్పుకని తమ ఇంటికొచ్చింది. అక్కకు పురుడొచ్చింది. వెంటనే నాన్న ముహూర్తాలు పెట్టుకోటానికని వరంగల్ వెళ్ళారు. టెలిగ్రాం అందగానే కొడుకుని చూసుకోటానికి బావ వచ్చారు. ఆ రోజు రాత్రి ఇంట్లో ఎవరూ లేరు. అమ్మ అక్కకు తోడు పడుకోటానికి ఆస్పత్రికెళ్ళింది. రాత్రి నిద్రలో బావ ఎప్పుడు దూరాడో ఏమో తన పక్కలో తను అర్ధరాత్రి నావ

స్థలో ఆగిపోయి వుండిపోయింది ఆయన చేతలకి. తన్ను నలిపేస్తున్నాడు ఏదేదో చేస్తున్నాడు. మొగవాడు కలిగించిన తొలిమత్తులో తను ఏ లోకాల్లోనో తేలిపోతోంది. అంతా అయిపోయింతరువాత గాని స్పృహలోకి రాలేదు తను.

అప్పుడంది తను, "ఏమిటిది బావా?" అని. అయితే తనకేం తప్పుచేసినట్లనిపించలేదు. హాయి గా, మరింతగా ఆ అనుభవం కావాలనిపించే ట్టుంది.

"సారీ మైనా! కోరిక చంపుకోలేకపోయాను. ఇంత అందాన్ని స్వంతం చేసుకోకుండా వుండలేక పోయాను" అని కన్నీళ్లు పెట్టుకున్నాడు.

ఇంత అందాన్ని అనుభవించినా ఆనందం కన్పించని ఆ ముఖం, ఏడుపు ముఖం చూసే సరికి తనకి చిరాకేసింది. అతనంటే జుగుప్స కలిగింది. "ఛీ ఇహ చాల్లే, వెళ్ళు" అంది తను.

ఆయన తలవాల్చుకుని వెళ్ళిపోయాడు. పిరికి ముఖం. పిరికి ముఖమయినా ఎంత సుఖమిచ్చాడు! ఆ తరువాత భర్తపొందులో కూడా తన కంత హాయి అన్పించలేదు. మళ్ళీ అలాంటి అవకాశం రాలేదు. ఆ పిరికి ముఖమే కల్పించుకో లేకపోయాడు. తను కాదనేది కాదు. తను కన్పించినప్పుడల్లా ఆశగా, ఆబగా చొల్లుకార్చుకునే కుక్కలా నోరుతెర్చుకుని చూస్తూండేవాడు. తనంతట తానే లొంగిపోయి చులకన కావటం ఇష్టంలేక తను అవకాశం కల్పించుకోలేదు.

మళ్ళీ తలుపు దబదబా మోగింది. అతనీసారి పిలవలేదు. ఈ శబ్దానికి ఎవరైనా వస్తారేమో భయమేసింది ఆమెకి. 'మరీ అంబోతులావున్నాడు. తనకిష్టం లేకపోతే ఏ పొగరుబట్టిన అంబోతయినా ఏంచేస్తుంది. మార్దాం ఇతని సంగతి తేల్చాల్సిందే' దబదబా వళ్ళు తుడుచుకుని చీరకట్టుకుని బాత్‌రూం తలుపు తెరుచుకుని గదిలోకొచ్చింది సునయన.


"అసలు స్నానమే చెయ్యనన్నారు. ఎంతసేపండీ ఆ స్నానం... రండి బ్రెడ్ తినండి. టీ ఇప్పటికే చల్లారిపోయింది..."

'ఇంకా కొంత సంస్కృతి మిగిలివున్నదన్నమాట అంబోతులో. తిన్న తరువాత గాని మీద వాలడన్నమాట' అనుకుంది ఆమె.

మాట్లాడకుండా వచ్చి బ్రెడ్ తిని, టీ తాగింది.

"ఇహ పడుకోండి... ఒంటిగంటవుతోంది. మళ్ళీ పెందరాళే లేవాలి. గుడ్‌నైట్" అన్నాడతను లైటార్పేస్తూ.

అతను పక్కమీద వాలి దుప్పటి ముసుకుతన్నే శాడు. 'మొగజాతిని గూర్చి తనకు తెలియందేం లేదు. ఇది మేకతోలు కప్పుకున్న మృగరాజమన్న మాట. తన బావగారూ ఇంతే, పగలంతా ఎంత




మర్యాదగా వుండేవాడు. రాత్రి నిద్రపోనిచ్చి పక్కలో చేరే జాతి ఇది. తనివ్వాళ నిద్రపోకూడదు' మంచం మీద బిగుసుకు కూర్చుంది సునయన.

అతను క్షణంలో నిద్రపోయాడు. ఆమె ఆలోచనల్లో వుండిపోయింది.

ఇతనికి పెళ్ళయి వుంటుందా? ఆయ్యే వుంటుంది. మరి ఈ చిరుతిండ్ల బుద్ధి ఎందుకో? ఈ మొగాళ్ళంతా ఇంతే. ఆడదాని పొందుకు, కనీసం స్పర్శకోసం తహతహ లాడతారు. ఆ మధ్య తనకు జ్వరం వస్తే, తను ఇంటి ఔట్‌హౌస్ లోనే క్లినిక్ తెరచిన డాక్టర్ రమణమూర్తి దగ్గరకు తీసుకు వెళ్ళారాయన. కుర్రడాక్టర్ పక్కనున్న కర్టెన్ పార్టిషన్‌లోకి తీసికెళ్ళి బల్లమీద పడుకోబెట్టి తన గుండెల్ని శ్రద్ధగా పరీక్షించసాగాడు. జ్వరంగా వుంది కదా! సరిగా తలకూడా దువ్వుకోలేదు కదా! అయినా బెల్లం మీద వాలే ఈగల ఆతృత అతని కళ్ళల్లోనూ కనపడ్డది.

టెంపరేచర్ చూడలేదు. నాడి చూడలేదు. కనీసం నటించాలన్నా జ్ఞానం కూడ పోయింది అతనికి. స్టెతస్కోప్ తగిలించుకుని నా హార్ట్ బీట్ వింటున్నాడు. నా బొంద. నా హార్ట్ బీట్ ఏం విన్పడుతుంటుంది అతనికి. అతని గుండే వంద మైళ్ళ వేగంతో కొట్టుకుండటం విన్పించివుండాలి అతనికి. తనప్పుడు బ్రా వేసుకోలేదు. లూజు జాకెట్టు వేసుకుంది. అతను స్టెతస్కోప్ తన రొమ్ముల మీద పెట్టి ఇటు నొక్కుతూ, అటునొక్కుతూ, డయాఫ్రం పట్టుకున్న అతని చేతివేళ్ళు తన రొమ్ముల మీద గిలిగింతలు పెడ్తూంటే హిమాలయోత్తుంగ శృంగాధిరోహణం చేస్తున్నాడతను. తనకూ ఉత్సుకతగానే వుంది, కుతూహలంగానే వుంది. పోనీలే తాపత్రయపడు తున్నాడు అన్న జాలికలిగింది. కాని జాలిని ఈ మొగజాతి అపార్థం చేసుకుంటుంది. అందుకనే ఎంతసేపయినా రొమ్ములపై స్టెతస్కోప్ తీమని అతన్ని అడిగాను. "ఇంతకీ ఏమయింది డాక్టర్ అంతగా పరీక్ష చేస్తున్నారు" అని.

"ఏం లేదు... ఏం లేదు... అయిపోయింది" అని స్టెతస్కోప్ తీసేసి తన పొట్టనొక్కి పరీక్ష చేస్తున్నాడు. చేతివేళ్ళు మొగవాడి చేతివేళ్ళు బొడ్డు కిందకు తగులుతున్నాయి. కర్టెన్ పక్కన ఆయన కూర్చున్నారన్న స్పృహలేకపోతే ఆ వేళ్ళు ఇంకా కిందికి జారేవే.

'ఇంక లాభం లేదని' తను లేచికూర్చుంది. అతనూ సర్దుకున్నాడు. గ్రహించాడు, తను గ్రహించినట్టు. "ఏం లేదు. జలుబూ, ఇన్ఫెక్షన్ అంతే. రెండ్రోజుల్లో తగ్గిపోతుంది" అని నసుగుతూ కర్టెన్ దాటి తన కుర్చీవైపు వెళ్ళాడు.


ఇలా ఎంత మందిని తను పట్టిచూడలేదు. అందరి దృష్టీ ఒకేవైపు. తను అందరికీ అందని చందమామ. తన క్లాస్‌మేట్ రామం......

కళ్ళు మండుతున్నట్లుంటే, పక్కమీద నడుం వాల్చి ఓ క్షణం కళ్ళు మూసుకుంది సునయన.

'అదుగో కదులుతున్నారతను. లేచాడు. టేబు ల్ దగ్గరకెందు కెళ్ళాడు? మంచినీళ్ళు తాగటానికి కాబోలు. మళ్ళీ వచ్చి పక్కమీద కూర్చున్నాడు. పడుకోరేం? ఏం ఆలోచిస్తున్నాడు? అయ్యో! అదేంటి మృగంలా తన మీద పడ్డాడు. తన వళ్ళు నలిపేస్తున్నాడు. పిండేస్తున్నాడు. బట్టలు విప్పేస్తు న్నాడు. తను లేవటానికి ప్రయత్నిస్తోంది. అతను లేవనీయలేదు. అతన్ని కొరికింది. అతను చెంప మీద యాడ్చికొట్టాడు. తను తప్పించుకోవాలని యుద్ధం చేస్తోంది. ఉహూ తన ఒంట్లో శక్తి ఉడిగిపోయింది. తను వివస్త్ర అయింది. మృగం విజృంభిస్తున్నాడు. కొండల మీదినుండి లోయల్లోకి దుముకుతున్నాడు. అయిపోయింది. అంతా అయి పోయింది. ఇదేవిటీ ఇతని పొందు ఇంత హాయినిస్తోం దేం' తన మనస్సు ఆనందంతో ఉరకలు వేస్తోందేం? అతన్ని హాయిగా స్నానించమని తన మనసు, శరీరం ద్రవమై, సెలయేరై, నదియై ప్రవహిస్తోందేం?

## మిస్టరీ మ్యాగజైన్

పత్రికారంగంలో కొత్త పోకడలకు గుర్తుగా మరో పత్రిక ప్రారంభం కానుంది. ప్రముఖ సస్పెన్స్ హర్రర్ చిత్రాల దర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ పేరు మీద త్వరలో ఓ మిస్టరీ మ్యాగజైన్ వెలువడుతోంది. 200 పేజీలతో 10 రూపాయల వెలతో ఈ పత్రిక ఉంటుంది.




ఇదేవిటి! ఇతను అతను కాదు... రాముమా? కాదు సుబ్బులు... బావగారా... ఆయనా? కాదు... మామయ్య లాగవున్నాడు,... ఇదేం పని మామయ్యా...' ఇన్నేళ్ళొచ్చి నీకు బుద్ధిలేదూ...?

"వయసుకీ దీనికీ ఏం సంబంధమే నైనీ! ఐ లైక్ యు వెరీమచ్" అన్నాడాయన వెకిలి నవ్వు నవ్వుతూ.

"ఛీ... ఛే..." అని ఆయన్ని పై నుండి తోసేసి లేచి కూర్చుంది సునయన.

"అయ్యో...! నిద్ర కల! ఎంత పొరపాటు?!" అనుకుంది పక్క బెడ్ మీద నిద్రపోతున్న ఆనంద్ వంకచూసి.

తెల్లవారుఝామయినట్లుంది. వాచీ చూసుకుంది సునయన. ఆరయింది. 'పొద్దున్నే లేవాలన్న మనిషి ఇంకా బండ నిద్రపోతున్నాడే. పట్టి బండ లాగున్నాడు. జడస్వరూపం. చవట' అనుకుని ఆమె కాలకృత్యాలు తీర్చుకోటానికి బాత్‌రూంలోకి వెళ్ళింది. ఇప్పుడామెకి అతనంటే వళ్ళుమండి పోతుంది.

బాత్‌రూంలో నుండి ఆమె వచ్చేటప్పటికి, ఆనంద్ సూట్‌కేస్‌లో నుండి రైల్వే టైం టేబిల్ తీసి చూస్తున్నాడు.

"కానివ్వండి. 7.35 కి తుంగభద్రా ఎక్స్‌ప్రెస్ వుంది. మిమ్మల్ని ట్రైనెక్కించి, నేను బస్సులో నిజామాబాదు వెళ్ళిపోతాను" అని అతను బాత్‌రూంలో దూరాడు.

అతని ప్రవర్తన ఆమె అహంకారాన్ని దెబ్బతీసింది. అందమైన ఆడదాన్ని కోరకపోవటం, అవకాశం దొరికినా ప్రయత్నించక పోవటం ఆమె అందాన్ని అవహేళన చెయ్యటం, ఆమె అహాన్ని గాయపర్చటం. స్త్రీ ఆస్తి అందం. అది లేదు, దాని పట్ల ఇతరులకు ప్రలోభం లేదు అనుకున్నప్పుడు కలిగే మనోవ్యధ దుర్భరం. అప్పుడు ఆత్మ విశ్వాసం కోల్పోయిం దామె.

స్టేషనుకు వచ్చారు ఆనంద్, సునయనా. ట్రైన్ ఎక్కబోతూ, "రూం రెంటూ, మిగతా ఖర్చులు ఎంతయినయ్యో చెప్పండి, ఇస్తాను" అంది ఆమె.

"ఫర్గెటిట్. మన స్నేహానికి గుర్తుగా, గిఫ్ట్‌గా అదలాగే వుండనివ్వండి. మనం ఇంకెప్పుడూ కలవం. మీ పేరు కూడా నాకు తెలీదు. అయినా నేను ఎలాంటి మనిషినో మీరు మర్చిపోరు. భయం లేదని చెప్పాను. ఐ కెప్ట్ మై వర్డ్" అని నవ్వుతూ వీడ్కోలు పల్కాడు ఆనంద్.

'నీ శ్రాద్ధం... జడపదార్థం. ఛీ నువ్వూ ఓ మగాడివేనా?' అనుకుంది ఆమె మనసు. తనమీద తనకే నమ్మకం పోయినట్లుగా ట్రైనెక్కింది సునయన. మనసు భారంగా వుంది. పట్టలేనంత ఉక్రోషంగా, అవమానించబడినట్లుగా హర్ట్ అయినట్లుగా ఫీలవసాగింది ఆమె. బండి కదిలింది. ఆనంద్ చెయ్యూపి చివరి వీడ్కోలు చెప్తున్నా, ముభావంగా చూస్తూండిపోయింది సునయన.

కిటికీ పక్కసీటతను "ఎక్కడికి వెళ్ళాలి మీరు?" అని అడిగాడు.

"కర్నూలు"

"అంతదూరం ఏం నిలబడతారు. ఇక్కడ కూర్చోండి. నేను అక్కడ మా వాళ్ళ పక్కన సర్దుకు కూర్చుంటాను" అని లేచి ఆమెకి సీటు ఆఫర్ చేశాడతను.

"థాంక్స్" అంది ఆమె చిరునవ్వు నవ్వుతూ. మెల్లగా ఆమె మనసుకి స్వస్థత చేకూరింది. ఆమెలో తిరిగి విశ్వాసం పునరుజ్జీవించింది.

●

### అనుభవం

"సస్పెన్స్ ఫుల్‌గా ఒకే దర్శకుడ క్రింద ఆరు సినిమాల్లో ఏకధాటిగా నటించిన మీరు, ఏడో సినిమాలో ఆదే దర్శకుని దగ్గర నటించడాన్కి ఎందుకు ఒప్పుకో డం లేదు?" విలేఖరి వివాదరావు అడిగాడు.

"అప్పట్లో చీర, జాకెట్ సరిగ్గా కట్టుకోడం వచ్చిచచ్చేది కాదు. ఎక్కడ ఏది పెట్టుకోవాలో, పట్టుకో వాలో తెలిసేది కాదు. అంతటికి ఆ దర్శకుడి మీదే ఆధారపడేదాన్ని?! ఇప్పుడు నాకు ఆ బాధలు భయాలు ఏమీ లేవుగా!?"

— యు. చిట్టిబాబు (గోదావరిఖని)

